రాగం : ఖరహరప్రియ (క), కాపి (హిం)
తాళం : త్రిస్రగతి (క), దాద్రా (హిం)

రచన : వింజమూరి శివరామారావు
సంగీతం : డా॥ మంగళంపల్లి బాలమురళీకృష్ణ
గానం : డా॥ పి.బి. శ్రీనివాస్

# 12. పడవ నడపవోయ్

ప॥ పడవ నడపవోయ్ పూల పడవ నడపవోయ్

చ॥1 చుట్టిన తెరచాపనెత్తి గట్టిగ చుక్కాని పట్టి

ఒరగనీక సురగనీక తరగలపై తేలిపోవ ॥పడవ॥

చ॥2 చక్కని రాయంచనంచు చుక్కల తళుకెంచుకొంచు

మిన్నుమన్ను కలుపుచున్న కన్నులలో సాగునంట

ఊరుదాటి ఏరుదాటి కడలి నాల్గు కడలను దాటి

చీకు చింతలేని వింత లోకానికి చేరునంట ॥పడవ॥